కథ

# వర్క్‌షాప్

-లాస్య

**"ఏంటోయ్? అప్పారావ్? కళ్ళలా ఎర్రగా ఉన్నాయి. రాత్రంతా నిద్రపోకుండా చేసిన ఘనకార్యమేమిటి?' అంటూ ప్రశ్నించాడు.**

అప్పుడే ఆఫీసులో అడుగెట్టిన మిత్రుడిని చూస్తూ పరమేశ్వరరావు 'ఆ! ఏం లేదు' అంటూ నసిగాడు.

"ఏంటి కథ? షరామామూలేనా?" అన్నాడు. వ్యంగ్యంగా భుజంగం.

" ఛ!ఛ! ఆ పాడు సరదాలన్ని ఎప్పుడో స్వస్తి చెప్పాను."

"మరి" అంటూ ఆత్రంగా ప్రశ్నించారు ఇద్దరూనూ..

"ఓ కవిత వ్రాద్దామని కలం పట్టుకొని కూర్చొన్నాను. ఆలోచనలు ఓ కొలిక్కిరాక రాయడం, చించడం, రాయడం చించడం, అలా చాలాసేపుండి పోయానులే!' అన్నాడు అప్పారావు దర్పంగా.

"ఓ! సాహితీ సేవ చేస్తున్నావన్నమాట! అలా నిద్రను పాడు చేసుకుంటూ కాగితాలు పాడుచెయ్యక పోతే.. నీ

ఉండే వీధి చివర ఉన్న ఆ రచయిత రాంబాబు గారి కలిసి ఏదైనా సలహా అడక్కపోయావా?" అడిగాడ పరమేశ్వరరావు.

"ప్రయోజనం ఉంటుందంటావా?' అడిగాడు అన మానంగా అప్పారావు.

తప్పకుండాను ఎందుకంటే ఆ మధ్య ఓ సభల మాట్లాడుతూ ఆయన.

"యువ రచయితలను ప్రోత్సహించడం...కాదు కాద తయారు చెయ్యడం నా జీవితాశయం అంటూ గొప్పగ చెప్పుకున్నాడు. ఒకసారి వెళ్ళు ఏం పోయింది?" అంటు మిత్రునికో ఉచిత సలహా పారేశాడు పరమేశ్వరరావు.



ఆ రోజు రాత్రి కలల్లో తానిక రచయితయైపోయినట్లు ఏవో సభలూ, సమావేశాలూ. అంటూ తేలిపోయాడు అప్పారావు.

మొదట కథ వ్రాద్దామా అనుకొన్నాడు. ఊహ..

అప్పుడేనా? కొన్నాళ్ళుపోయాక చూసుకో వచ్చులే..

పోనీ నాటకం రాస్తేనో? అమ్మో! ఆ డైలాగులు...ఆ పాత్రలు వగైరా..వగైరా..కొంచెం కష్టమేమో? పోనీ మొదట ఓ చిన్న కవిత రాసితీసికెళ్లాను? అనుకున్నాడు.

నానా అవస్థలు పడి మొత్తానికొక కవితలాంటిది రాశానన్పించాడు.

దాన్ని పట్టుకొని ఆదివారం చూసుకొని బయటలు దేరే ముందు గుర్తొచ్చిన దేవుళ్ళందరికీ మొక్కుకుని రాంబాబు గారింటికి బయలు దేరాడు కాబోయే రచయిత అప్పారావు.

తలుపు తట్టి లోపలికి వెళ్ళి, ఏదో రాసుకొంటోన్న రాంబాబుకి నమస్కారముచేసి, తనను తాను పరిచయం చేసుకొని, వచ్చిన పని చెప్పాడు.

విషయం విని మహదానందపడిపోతూ రా! రావయ్యా! కూర్చో. ఏదీ నీ కవిత అంటూ అప్పారావు చేతిని ఆ కాగితాన్ని పసి బిడ్డ నందుకున్నంత ఆప్యాంగా చేతుల్లోకి తీసుకోవడం చూసిన అదే మన అప్పారావు.

"ఆహా! ఏమదృష్టం? అంతగొప్ప రచయితైయుండీ, ఊరు పేరులేని తనలాంటి వాళ్ళను ఎంత అభిమానంతో పలుకరిస్తున్నాడు" అంటూ మనసులో తెగ మురిసి పోయాడు.


ఇంతలో ఫోన్ రింగవడంతో లేచి వెళ్ళి ఏదో మాట్లాడుతూ చివరగా "తప్పకుండా నండీ రెండు రోజుల్లో మీకేవిషయం కబురు చేస్తాను ఉంటానండీ" అంటూ ఫోను పెట్టేసి వచ్చి కూర్చుంటూ "చూడు అప్పారావు నా గురించి గానీ, నే చేస్తున్న సాహితీ కార్యక్రమాల గూర్చి గానీ వినే ఉంటావ్. ఈ మధ్యనే మన జిల్లాలో ఓ సాహితీ సంస్థ నొటకి ఏర్పాటు చేశామోయ్ ప్రతియేట ఉత్తమ రచయితలను ఎంపిక చేసి సన్మానించాలనీ నిర్ణయించు కొన్నాము. ఆ విషయమే వారు ఇపుడు గుర్తుచేశారు. ఎందరో అభిమానులు, నీలాంటి వర్ధమాన రచయిత లందరు ఉడుతా భక్తిగా విరాళాలివ్వకపోతారా? అనే నమ్మకంతో ఈ పనిని నెత్తిన వేసుకొన్నాను. ప్రతి వారి నుండి ఐదొందలకు తక్కువ కాకుండా సేకరించాలను కొంటున్నాము ఎలా ఉంది మా ఆలోచన" అంటూ అర్థోక్తిగా ఆగాడు.

"భేషుగ్గా ఉందండీ" అంటూ కిందటి రోజందుకున్న జీతం తాలుకూ డబ్బును జేబులోంచి తీసి ఐదు పచ్చనోట్లను తిరుపతి వెంకటేశ్వరునికి ముడుపులు చెల్లిస్తుంత భక్తితో ఆయన ముందుంచాడు అప్పారావు.

"శుభం! వెళ్ళి రావయ్య నీ కవితను పరిశీలించి అవసరమనుకుంటే మార్పులు చేసేస్తాను. అందుకు నీకేం అభ్యంతరం లేదు గదా" అన్నాడు రాంబాబు.

"అబ్బే! ఎంత మాటండి" అంటూ సెలవు తీసుకని

## హీరోగా కృష్ణారెడ్డి



తెలుగు సినీ రంగంపై కృష్ణారెడ్డి చిత్రాల హోరు, కలెక్షన్ల జోరు పెరుగుతోన్న కాలమిది. 20 సం॥ల క్రితం 'పగడాల పడవ' సినిమాలో హీరోగా చిత్ర రంగ ప్రవేశం చేసిన ఎస్వీ కృష్ణారెడ్డి, ఎన్నో ఏళ్ళకు దర్శకుడిగా విజయుడై మళ్ళీ హీరో కాబోవడం విశేషమే! శాస్త్రీయ నృత్య సంగీతాల్లో ప్రవేశమున్న ఈయన హీరోగా కూడా 'హిట్ కొట్టగలడని సినీ జీవుల భోగట్టా!

-రంజన.


వెనుదిరిగాడు.

మరో నాలుగు రోజులు పోయాకా రాంబాబు గారిచే సవరించబడిన తన కవితను చూసేసరికి 'అది తనదేనా' ? అన్న అనుమానం వచ్చింది అప్పారావుకి. రంధ్రాన్వేషణ చేసి చివరకు తను రాసిన ఓ నాల్గు పదాలు కన్పించే సరికి "అమ్మయ్య! ఇది నా కవితే" అనుకుంటూ మురిసి పోయాడు.

మరో నెలకి కాబోలు తన కవితను క్రింద తనపేరును ఓ వారపత్రికలో చూసుకొని ఎగిరి గంతేశాడు. అంతేకాదు ఆఫీసులో తన కొలిగ్స్‌కు విందంటు మరో పచ్చనోటును ఖర్చుచేశాడు కూడా.

అలా మరో రెండు కవితలు రాంబాబుగారిచే సవరించబడి (కాదు తిరిగి రాయబడి) వరుసగా అచ్చయ్యాయి దాంతో అప్పారావు ఆకాశమంత ఎత్తుకి పోయాననుకున్నాడు. అంతేకాదు మనసులో "చ! మరీ ఇంత చిన్న కవితేమిటి? ఓ కథ రాస్తే పోలా?" అని నిశ్చయించుకున్నాడు.

క్రితం రోజు వీధి కుళాయ దగ్గర తాను చూసిన చిల్లర పోట్లాటను ఓ నాల్గు పేజీలు రాసుకొని గురువు గారి దగ్గర కెళ్ళాడు.




వి. బావాజి, కార్టూనిస్ట్, కురబలకోట-517350, జిల్లా:చిత్తూరు:

అప్పారావు చెప్పింది విన్న రాంబాబు చిరునవ్వుతో ఇంకేమోయ్! చకచకా ఎదిగిపోతున్నావ్..సంతోషం రా! కూర్చో...ఏమిటీ విశేషాలు? అంటూ జవాబు కోసం ఆగకుండానే..

"ఇప్పుడే మా సంస్థ వారు వచ్చి వెళ్ళారోయ్ నే చేస్తున్న సాహితీ సేవను గూర్చి తెగ పొగిడారనుకో! అంతేకాదు అద్భుతమైన ఓ సలహా కూడా ఇచ్చారనుకో! అదే నే తయారుచేస్తున్న "కవుల నుండి, కథకుల నుండి, నాటక రచయితల నుండీ ఇలా విడివిడిగా ఓ ఐదొందలకు తక్కువ గాకుండా (అదీ 'నీ పతి ప్రాణంబు తక్క' ఎన్టిఆర్ స్టయిల్లో) చందాలిప్పిస్తే, ముమ్ముందు మరెన్నో కార్యక్రమాలను చేయొచ్చనీ" చెప్పడమే కాదు నాచే సరే నన్పించుకొని మరీ వెళ్ళారోయ్! ఎలా ఉంటుందంటావ్? అని అడిగాడు అప్పారావు కళ్ళల్లోకి గుచ్చి గుచ్చిచూస్తూ..

విషయం గ్రహించిన అప్పారావుకు ఆముదం తాగిన ఫీలింగ్ వచ్చినా, బైటపడక ప్లాస్టిక్ నవ్వొకటి ముఖానికంటించుకొని "బ్రహ్మాండంగా ఉంటుందండీ అంటూ లేచి నేవస్తానండీ " అన్నాడు.

ఏది కథ రాశానన్నావు గదా?

"అవునండీ! వస్తున్న హడావుడిలో అది మరో ప్యాంటు జేబులో ఉన్న సంగతి మరచిపోయాను, దాన్ని తీసుకొని మరోసారి కలుస్తాను" అంటూ పరుగు లాంటి నడకతో వీధిలో పడ్డాడు.

ఓ రచయితగా అచ్చులో తనపేరును చూసుకోవాలన్న తహతహతో "తాను రాసిన దాన్ని చూసి తనదేనా అన్నంతగా మార్చినా పట్టించుకొని తానెంత మూర్ఖుడు? సంస్థకు విరాళమిస్తున్నాను అని అనుకున్నాడే గాని ప్రతి ఐదొందలకు ఓ మూడు రచనలను మార్చి రాసిస్తారని ఊహించలేకపోయాడు. తమ బలహీనతలన్ని ఆసరాగా చేసుకొని ప్రోత్సాహమనే ముసుగుతో తనలాంటి వారిని ఎలా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారో తెలిసే సరికి తల తిరిగిపోయింది అప్పారావుకి.

అంతేకాదు "నాకే పేరొద్దు...నేనే రచనలు చెయ్యను గాక చెయ్యను అని నిర్ణయించుకొన్నాక గాని మనసు కుదుట పడలేదు.

ప్రతినెలా అమ్మా నాన్నలకు పంపించాల్సిన తన కష్టార్జితాన్ని కుహనా పేరు ప్రతిష్టల కోసం వృధా చేసినందుకు బాధపడ్తూ ఆ తప్పును సరిదిద్దుకోవడానికి మిత్రుని దగ్గరకెళ్ళి అప్పుగా ఓ ఐదొందలను తీసుకొని ఆ డబ్బును మనియార్డర్ చేయడానికి పోస్టాఫీసు వైపుగా నడిచాడు రచయిత కావాలనుకొని కాలేని అప్పారావు.

తర్వాత కొన్నాళ్ళకు తెల్సింది. తాను విరాళమిచ్చిన ఆ సంస్థ ఒకప్పుడుండేదనీ, దానికిపుడు సిసలైన చిరునామా లేదనీ..పాపం అప్పారావ్. ★


-లాస్య
ఇ.నం.5-4-27
క్లబ్‌రోడ్
కామారెడ్డి-503 111.





"ఏవండి! చీరల కొట్టు బయట ఏదో బోర్డు పెట్టారు! ఏంటది?" అడిగింది కమల.

"అదా! పది నిముషాలలో చీర తీసుకున్నవారికి 50 శాతం డిస్కౌంట్ అని..." చెప్పాడు శ్రీనివాస్.


-పి.వి.మురళీ కృష్ణ
ఇ.నం.16-11-418/3/2,
ఆంధ్రా లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్-500 036.


# కళాకారులను ప్రోత్సహించడమే మా ఉద్దేశ్యం..



'శక్తి' సీరియల్ నటి కిన్నెరపై క్లాప్ ఇస్తోన్న శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి.

ప్రముఖ నవలా రచయిత సూర్యదేవర రామ్మోహన్ రావు రాసిన డైరెక్టు నవల ఆధారంగా... "యునైటెడ్ సెవెన్" అనే సంస్థ నిర్మిస్తున్న టీ.వీ.సీరియల్ "శక్తి" ఇటీవల హైదరాబాదు, జూబ్లీహిల్స్‌లోని రాయల్ హెల్త్ క్లబ్‌లో షూటింగ్ ప్రారంభమైంది. శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి ప్రముఖ చలన చిత్ర నటి క్లాప్ ఇవ్వగా, కిన్నెరపై ముహూర్తపు షాట్ చిత్రీకరించారు.

ఈ సందర్భంగా యూనైటెడ్ సెవెన్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వల్లభనేని జనార్ధన్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పాత, కొత్త కళాకారులనూ, దర్శకులనూ, రచయితలనూ ప్రోత్సహించడమే మా ఉద్దేశ్యమన్నారు.

ఈ సీరియల్ ఏకధాటిగా 30 రోజులు షూటింగ్ జరుపుకుంటుందనీ, దీన్ని ఓ ప్రైవేట్ ఛానల్‌కు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో ఉన్నామన్నారు. ఈ సీరియల్‌లో ఇప్పటి వరకూ వల్లభనేని, కిన్నెర, సుగంధ, మోహనకృష్ణ, అరుణ్ శ్రీనివాస్, రాజేష్, ఎం.ఆర్.చౌదరి, వేణు నటీనటులుగా ఎన్నికయ్యారనీ, ఇంకా చలన చిత్ర నటులను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. దీంట్లో ఒక టైటిల్ సాంగ్ పెడుతున్నామని వల్లభనేని తెలిపారు.

ఈ సీరియల్‌కు ఛాయాగ్రహణం: మెట్ల మెహర్‌బాబు, మేకప్: కో-డైరెక్టర్: సోమరాజు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: కామినీ వెంకటేశ్వరరావు, కథ,మాటలు, టెలిప్లే, దర్శకత్వం: సూర్యదేవర రామ్మోహన్‌రావు, సమర్పణ: యునైటెడ్ సెవెన్.

-సినీరాజా